:: "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 02.11.2020 ::

**01.** పల్లవి : చేరి యశోదకు శిశువితడు ।
ధారుణి బ్రహ్మకు తండ్రియుఁ నితడు ॥ ॥ చేరి యశోదకు ॥

**02.** చరణం : సొలసి చూచినను సూర్య చంద్రులను ।
లలివెదచల్లెడు లక్షణుడు ।
నిలిచిన నిలువున నిఖిల దేవతల ।
కలిగించు సురలగనివో యితడు ॥ ॥ చేరి యశోదకు ॥

**03.** చరణం : మాటలాడినను మరి యజాండములు ।
కోటులు వొడమేటి గుణరాశి ।
నీటగునూర్పుల నిఖిల వేదములు ।
చాటువ నూరేటి సముద్రఁ మితడు ॥ ॥ చేరి యశోదకు ॥

**04.** చరణం : ముంగిట పొలసిన మోహనఁ మాత్మల ।
పొంగించే ఘన పురుషుడు ।
సంగతి మావంటి శరణాగతులకు ।
నంగము శ్రీ వేంకటాధిపుఁ డితడు ॥ ॥ చేరి యశోదకు ॥

- - -